రేపు రామ్‌దేవ్‌రావ్ ఆస్పత్రిలో వైద్య శిబిరం

ఆల్విన్‌కాలనీ: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హెల్తీ బిగినింగ్స్, హోప్‌ఫుల్ ఫ్యూచర్స్' 'ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనక భవిష్యత్‌లు' అనే నినాదంతో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ సంస్థ తల్లి, పిల్లల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దీన్ని పురస్కరించుకొని రాందేవ్‌రావ్ ఆస్పత్రిలో తల్లి, పిల్లల వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి ఎండీ డాక్టర్ కె. కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు శనివారం తెలిపారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత గైనకాలజీ, డిపియాట్రిక్ కన్సల్టేషన్, మోమొగ్రఫీ తదితర పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

వైభవంగా రాములోరి పల్లకీసేవ



పల్లకీ సేవలో కార్పొరేటర్, భక్తులు

పటాన్‌చెరు టౌన్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం రెండో రోజు డివిజన్ పరిధిలోని శ్రీకోదండ సీతారామస్వామి దేవస్థానంలో కార్పొరేటర్ కుమార్‌యాదవ్ అధ్యక్షతన ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నరసింహాచారి, శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, హోమం, ధ్వజారోహణ తదితర పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మణికొండ: అనారోగ్యంతో ఆస్పత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం (సీఎంఆర్ఎఫ్) ఎంతో ఉపయోగపడుతున్నదని, దాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి అన్నారు. ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందిన పుప్పాలగూడకు చెందిన రాజ్యలక్ష్మికి రూ. 60 వేల చెక్కు మంజూరు కావటంతో దాన్ని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సూచన మేరకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు బి. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వివాహితపై లైంగిక దాడి

పోలీసుల అదుపులో నిందితుడు

గచ్చిబౌలి: ఓ ఐటీ కంపెనీలో హౌస్ కీపింగ్ పనులు చేసే యువతి (వివాహిత)పై అదే కంపెనీలో పాంట్రీ బాయ్‌గా పని చేసే ఉద్యోగి లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు అందడంతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన యువతి, ఆమె భర్త ఇద్దరు కలిసి నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో హౌస్ కీపింగ్ పనులు చేస్తున్నారు. మార్చి 4వ తేదీన పాంట్రీ బాయ్‌గా పని చేసే అస్సాంకు చెందిన సృజల్ కింది ఫ్లోర్‌కు రావాలని ఫోన్ చేశాడు. అక్కడికి వెళ్లిన తరువాత నోరు మూసి వాష్ రూమ్‌లోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలు భర్తకు చెప్పింది. అనంతరం మార్చి 31న గచ్చిబౌలి పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఎవరికీ చెప్పవద్దని ఫోన్ చేసి బెదిరించడంతో ఆలస్యంగా ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

ఆలయాల వద్ద కల్యాణ మండపాల ఏర్పాట్లు

- ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ల్యాణోత్సవాలు
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గచ్చిబౌలి/శేరిలింగంపల్లి/రాయదుర్గం: శ్రీరామనవిమి పర్వదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీలలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. పలు ఆలయాల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి కల్యాణాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు.



హుడాట్రేడ్ సెంటర్‌లోని రామాంజనేయ ఆలయంలో...



శేరిలింగంపల్లిలోని సీతారామంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు

ఎండవేడిని దృష్టిలో పెట్టుకొని చలువ పందిళ్లను, శామియానాలను ఏర్పాటు చేసి భక్తులు కల్యాణాన్ని కూర్చొని తిలకించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. ఆలయాలను మామిడి ఆకులు, పూలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

కాలనీల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యం

కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్



రైల్ విహార్ కాలనీలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి: కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తెలిపారు. రైల్ విహార్ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డును పరిశీలించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధమ కర్తవ్యం అన్నారు. కాలనీలో ఇతర అంతర్గత రోడ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి, సీసీ రోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ భాస్కర్, డివిజన్ గౌరవాధ్యక్షుడు వీరేశం గౌడ్, రైల్ విహార్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, కామేశ్వరరావు, వెంకటరమణ, బలరామ్, సురేష్, శ్రీనివాస్, నాయకులు లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



చందానగర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ తదితరులు

చందానగర్: పురుషులతో సమానంగా పోటీ పడి అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. శనివారం చందానగర్‌లోని క్రిస్టల్ గార్డెన్స్‌లో పీఆర్‌కే చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, సృష్టిలో జీవం లేదు, అసలు సృష్టి లేదన్నారు. సమాజాన్ని కంటిపాపలా కాపాడే స్త్రీ మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. మహిళలు అన్ని రంగాలలో నిలవాలని, మహిళ సాధికారికత సాధించాలని, మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామన్నారు. మహిళల కోసం సాంస్కృతిక ప్రదర్శనలు, నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. అనంతరం సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వనరులను సద్వినియోగం చేసుకోవాలి



సోలార్ పవర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి: సహజవనరుల వినియోగంతో పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని దూబేకాలనీలోని బాలాజీనెస్ట్ అపార్ట్‌మెంట్స్‌లో రూ.8.40 లక్షలతో రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తగ్గిపోతున్న వనరుల తరుణంలో సహజసిద్ధమైన సౌరశక్తిని వాడుకొని సద్వినియోగం చేసుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. 14 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి అపార్ట్‌మెంట్ వాసులను ఆయన అభినందించారు. డివిజన్ అధ్యక్షుడు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, లక్ష్మణ్‌యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్, సభ్యులు ఆంజనేయులు యాదవ్, విజయ్‌భాస్కర్, విజయకుమార్, కిరణ్, మురళి, దేవేందర్, జాన్సీ, జాషువా, వినయ్ పాల్గొన్నారు.

చలివేంద్రాలతో దాహార్తికి చెక్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

చందానగర్: చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శనివారం మియాపూర్ రాజారాం కాలనీలో సీనియర్ నాయకులు రఘునాథ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభించడం చాలా గొప్ప విషయమన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు ప్రజలు దాహార్తికి ఇబ్బందులు కలగకుండా చలివేంద్రాలు ఉపయోగపడుతాయన్నారు. అనంతరం చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల విద్య కోసం లయన్స్ క్లబ్ చేయూత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

చందానగర్: చిన్నారుల చదువుల కోసం లయన్స్ క్లబ్ హోప్ చేయూతనందించింది. శనివారం చందానగర్‌లోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో చిన్నారుల విద్యను అభ్యసిస్తూ ఫీజు చెల్లింపులో భాగంగా రూ. 20 వేలు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్, కార్పొరేటర్ హేమ శ్యామల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 6వ తరగతి విద్యార్థి వి.భావన, 4వ తరగతి సాయి నిఖిల్‌లు విద్య కోసం ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. పేద వారికి సహాయం అందించడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులను కార్పొరేటర్ హేమ శ్యామల అభినందించారు. నేతలు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, మధు సుధన్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజశేఖర్, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'స్వరార్చన'

మాదాపూర్: కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించిన సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో నిర్వహించే అన్నమాస్వరార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం కుందన సంగీత నిలయం గురువు సతీష్ సాలూరి శిష్యబృందంచే అన్నమయ్య కీర్తనలను అలాపించారు. అదివో అల్లదిగో, చక్కనితల్లికి, కొండలలో నెలకొన్న, తందనానఅహి, చాలదా హరి నామ, వినరో భాగ్యము, అన్నిమంత్రములు, కట్టెదురా వైకుంఠం, ముద్దుగారే యశోద అంటీ బహుళ ప్రాచుర్యం పొందిన అన్నమయ్యసంకీర్తనలను కళాకారులు అలేఖ్య రామచంద్ర, అంజలీ రవీంద్ర, స్వప్నప్రభాకర్, పద్మసీతమ్మ, పి.కీర్తనరమేశ్, సావిత్రి, ప్రియాంక, సురేఖ, కల్యాణి తదితరులు పాల్గొని ఆలపించారు. కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నందికుమార్ జ్ఞాపికలను అందజేశారు.



సోషల్ మీడియాతో నష్టాలే అధికం



సదస్సులో పాల్గొన్న వక్తలు

చందానగర్: అన్ని రూపాల్లో సోషల్ మీడియాతో ప్రయోజనాల కంటే నష్టాలే అధికం అని ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్, జర్నలిస్ట్ డాక్టర్ పద్మజాషా పేర్కొన్నారు. కొండాపూర్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి పరిశోధన కేంద్రంలో ప్రజాస్వామ్యం ఎక్కడ: భారతదేశంలో ప్రస్తుత ధోరణులు, దాని అవతల' అనే అంశంపై ప్రత్యేక సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజాషా మాట్లాడుతూ... మీడియా వ్యాపార సంస్థలలో ఒక ప్రత్యేక వర్గం గుందరగోళ పరిచే కంటెంట్‌తో సమాజాని తప్పుదారి పట్టించడానికి చేసిన కుట్ర, ప్రయత్నాలను వివరించారు. జేఎన్‌యూ ప్రొఫెసర్ అజయ్, నాగార్జున విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజిరెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళి, కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సురేష్‌బాబు, సి.రాఘవాచారి ట్రస్ట్ కె.జ్యోత్స్న పాల్గొన్నారు.

యూట్యూబ్ చానల్ నిర్వాహకుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

పంజగుట్ట: ప్రశ్నించినందుకు ఒక యూట్యూబ్ చానల్ విలేకరిని, అతని కుటుంబ సభ్యులను విచక్షణారహితంగా దాడి చెయ్యడం, చెప్పుల దండ వేసి అవమానించడం ఎంతవరకు సబబని తెలంగాణ ముదిరాజ్ ఐక్య వేదిక అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ ప్రశ్నించారు. సదరు విలేకరి ఆడవాళ్లపట్ల ఎదైనా అవమానంగా మాట్లాడితే తమకు సాక్ష్యాలు చూపించాలని, అప్పుడు తామే అతన్ని శిక్షిస్తామని, కాని అర్ధరాత్రి 11 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి అతని తల్లిని, భార్యను, ఆఖరుకు పిల్లలపై కూడా దాడి చెయ్యడం వారి అహంకారానికి పరాకాష్ఠ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ ముదిరాజ్ సంఘాల నాయకులు అల్లుడు జగన్ ముదిరాజ్, అల్లాదుర్గం సురేష్, రాజశేఖర్ ముదిరాజ్, అంబర్‌పేట సతీష్‌లతో కలిసి మాట్లాడారు. పోలీసులు అసలు దాడి చేసిన వారిని పట్టుకోకుండా వెనక ఉన్న కొంతమందిని పట్టుకుని చేతులు దులుపుకుంటున్నారన్నారు. వెంటనే దాడి చేసిన ప్రతీ ఒక్కర్ని పట్టుకుని కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో తమ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వరంగల్ సభను విజయవంతం చేద్దాం

రామచంద్రాపురం (పటాన్‌చెరు): ఏప్రిల్ 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సిల్వర్ జూబ్లీసభను విజయవంతం చేయాలని నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ వి.ఆదర్శ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం రామచంద్రాపురం పట్టణంలో ఆయన నివాసంలో నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. వరంగల్ సభకు ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొలన్ బాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన పదవిని చేపట్టిన ఆదర్శ్‌రెడ్డిను ఘనంగా సన్మానించారు.

గిరిజన పరిరక్షణకు ఒప్పందం

ఏజీవర్సిటీ: గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజన వర్గాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడంతో పాటు వారు ఉంటున్న ప్రాంతాలలో పర్యావరణాన్ని కాపాడేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్), కలింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ సోషల్ సైన్సెస్ విశ్వవిద్యాలయం (కిస్-డు)భువనేశ్వర్ రెండు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నారు. రెండు సంస్థల ప్రతినిదులు ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ నరేంద్రకుమార్, కిస్-డు సంస్థ అధికారి ప్రశాంత్‌కుమార్ రౌత్రే ఇద్దరు సంతకాలు చేశారు. ఈ రెండు సంస్థలు గిరిజన అభివృద్ధి వివిధ అంశాలపై దృష్టి సారించి గిరిజన సంక్షేమంతో వ్యవహరించేలా చూడటం, గ్రామీణ వ్యవస్థాపకత కోసం గిరిజన యువతను ప్రోత్సహించడమే లక్ష్యంగా పనిచేశారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తారన్నారు. కార్యక్రమంలో ఇరు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నీటి సరఫరాను పెంచండి

మణికొండ: వేసవిలో ప్రజలకు సరిపడా నీటిని సరఫరా చేయకపోవటంతో వారు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే నీటి సరఫరా సమయాన్ని పెంచాలని జలమండలి మేనేజర్ రామకృష్ణారెడ్డిని మణికొండ మున్సిపాలిటీ, డాక్టర్ వైఎస్సార్ సెక్రటేరియట్ కాలనీ వాసులు కోరారు. శనివారం వారు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు బి.నాగరాజ మాట్లాడుతూ... తమ కాలనీలో వెయ్యి కుటుంబాలు, ఐదు వేల మంది జనాభా ఉండగా కేవలం అరగంట మాత్రమే లోప్రెషర్‌తో నీటిని సరఫరా చేయటంతో ఏ మాత్రం సరిపోవటం లేదన్నారు. తమ కాలనీ ఎత్తు ప్రాంతంలో ఉండటంతో నీటి సరఫరా సరిపడ రావటం లేదన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి: మంత్రి శ్రీధర్‌బాబు

బండ్లగూడ: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను నేర్పించాలని అప్పుడే సమాజాన్ని అర్థం చేసుకునే మంచి నాయకులు తయారవుతారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం సన్‌సిటీలోని గ్లెన్డేల్ అకాడమీలో నిర్వహించిన లీడర్ షిప్ డే 2025కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కేవలం మార్కులు మాత్రమే జీవితం కాదని తమకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రతిభ చూపేలా చిన్నారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కోరారు. ప్రతి చిన్నారిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని ఇతరులతో పోల్చి వారిపై ఒత్తిడి తేవొద్దు అన్నారు. అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకోని విద్యార్థి దశలోనే గొప్ప లక్ష్యాన్ని ఎంచుకోని దాన్ని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి రోజు కొత్త అంశాలను నేర్చుకునేందుకు ప్రయత్నించాలన్నారు. టెక్నాలజీ రోజురోజుకు కొత్త పుంతలు తరుణంలో వినూత్నంగా ఆలోచించాలన్నారు. అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు.

స్ఫూర్తిప్రదాత జగ్జీవన్‌రామ్

వాడవాడలా మాజీ ఉప ప్రధాని జయంతి

నివాళులర్పించిన ప్రముఖులు

గచ్చిబౌలి: స్వాతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూజగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో శనివారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



మసీదుబండలో బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్...



మాదాపూర్ రాజారామ్‌కాలనీలో ఎమ్మెల్యే గాంధీ



ప్రశాంత్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్‌జయంతి వేడుకలు



కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో...



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో...



రాయదుర్గంలో వివిధ పార్టీల నాయకులు



హఫీజ్‌పేట్‌లోని బీజేపీ కార్యాలయంలో...